
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం 03.03.2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి.. రియగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు
- పదేండ్లు అధికారం అనుభవించి.. ఏడాదిలో మమ్మల్ని దిగిపోమంటున్నడు
- పదేండ్లు ఫామ్ హౌస్ లో పడుకుని ఇప్పుడు నిద్రలేచిండు
- వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి ఎందుకు పట్టించుకోలేదు?
- జగన్ ను ప్రజాభవన్ కు పిలిచి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసిండు
- కృష్ణా జలాలు రాయలసీమకు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి చూసిండు
- పడావు పెట్టడంతోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలింది
- వనపర్తి బహిరంగ సభలో ముఖ్యమంత్రి



# పాలమూరు ద్రోహి కేసీఆర్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కలంజ్యోతి, వనపర్తి :**

పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు వలస వెళ్లే పరిస్థితి వచ్చేది కాదని కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వలస పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదన్నారు. ఆదివారం ఉమ్మడి మహబూబ్ నగర్ లోని వనపర్తి జిల్లాలో పర్యటించిన సీఎం.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కొత్త ఐటీ టవర్, కొత్త ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, జిల్లా పరిషత్ (బాలుర) పాఠశాల, జూనియర్ కాలేజీ భవనాల నిర్మాణం, శ్రీ రంగాపురం దేవాలయం అభివృద్ధి పనులు, పెబ్బేరులో 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణం, రాజానగరం – పెద్దమందడి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, ఎస్టీ హాబిటేషన్ వర్కింగ్ భవనం, పట్టణంలో సీసీఆర్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్రజా పాలన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గడిచిన పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది? అని నిలదీశారు. గుండెల్లో పెట్టుకొని ఎంపీగా గెలిపించున్న పాలమూరు ప్రజలను ఘోరంగా అన్యాయం చేశారని కేసీఆర్ పై ఆరోపించారు. కేసీఆర్ ముమ్మాటికి పాలమూరు ద్రోహి అన్నారు. పదేళ్ల పాటు ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచన చేయలేదని కేసీఆర్ పై మండిపడ్డారు. గతంలో వనపర్తి రాజకీయాల్లో కక్షలు, ధన ప్రభావం ఉండేది కాదని సీఎం చెప్పారు. ఐదేళ్ల క్రితం ఇక్కడి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్త శుద్ధితో ఉన్నారని సీఎం పేర్కొన్నారు. ఆయన రాష్ట్రానికి అంతో ఇంతో చేయాలని ముందుకొస్తున్నారని చెప్పారు. కానీ

మిగతా 2లో

# అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్!

## మొదలైన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగ్గా.. సోమవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఆ మేరకు ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే అన్ని పూర్తి చేశారు. నల్గొండ కేంద్రంగా వరంగల్ ఖమ్మంనల్లగొండ టీచర్స్ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. ఒక కరీంనగర్ వేదికగా మెదక్‌నిజామాబాద్‌కరీంనగర్‌ఆదిలాబాద్ గ్రాడ్యుయెట్, టీచర్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. ఉదయం 7 గంటలకు అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో అధికారులు స్ట్రాంగ్ రూంలను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం వరకు బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ఊపందుకోనుంది. కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 70.42 శాతం పోలింగ్ నమోదు కాగా, 2,50,106 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ స్థానంలో 91.90 శాతం పోలింగ్ నమోదైంది. వరంగల్ నల్లగొండ ఖమ్మం టీచర్స్ స్థానంలో 93.55 శాతం ఓటింగ్ నమోదైంది. కౌంటింగ్ కోసం 25 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు ఉండనున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ట్రెండ్ నేటి రాత్రి బయటకు వెలువడే ఛాన్స్ ఉంది. ఈ నెల 4న అధికారికంగా ఫలితాలను ప్రకటించనున్నారు. మరోవైపు పట్టభద్రుల స్థానం ట్రెండ్ రేపు సాయంత్రం వరకు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం!

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించిన కేటీఆర్
- కేసీఆర్ మీద ఉన్న కోపం రైతులను గోస పెడుతున్నారు
- వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది

2లో



# కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం!

*బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

- ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించిన కేటీఆర్
- కేసీఆర్ మీద ఉన్న కోపం రైతులను గోస పెడుతున్నారు
- వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది

**కలంజ్యోతి, సిరిసిల్ల :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట దేవుని గుట్ట తండాలో ఎండిపోయిన వరిపొలాలను మాజీ మంత్రి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్ లో పోస్తే.. దేవుని గుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేశారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్ర వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు.' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**ఎర్రటి ఎండల్లో కూడా మానేరు మత్తడి**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు మత్తడి దుంకిందని కేటీఆర్ అన్నారు. 'మిడ్ మానేరు అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెర్లను నింపి రైతులను కాపాడుకున్నాం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తా. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం. కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కొవాలి. కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్ లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధు కూడా రాలేదు ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు. నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలి. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్ కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు లో ఉన్నాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# పాలమూరు ద్రోహి కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నే ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు.

**ఒక్క సంతకం తెలంగాణకు యమపాశం..**

కృష్ణా జలాల కేటాయింపులో మాజీ సీఎం కేసీఆర్ చేసిన ఒక్క సంతకం తెలంగాణకు యమపాశంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఉన్న నీటి వినియోగం విషయంలో ఆయన తీసుకున్న నిర్లక్ష్యం చారిత్రాత్మక తప్పిదమన్నారు. న్యాయపరంగా కృష్ణా జలాల వాటా తెలంగాణకు రాకుండా అడ్డుపడ్డ దుర్మార్గుడు కేసీఆర్ అన్నారు. ఆంధ్రా ప్రాంత వాసులు కృష్ణా జలాలను రాయలసీమకు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించికుంటూ చూశారని కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ను ప్రగతి భవన్ కు పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయల సీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసిన వ్యక్తి కేసీఆర్ అని మండిపడ్డారు. అప్పటి మంత్రి హోదాలో ఉన్న రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని హామీ ఇచ్చివచ్చిన వ్యక్తి కేసీఆర్ అన్నారు.

**ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదానికి కేసీఆరే కారణం..**

ఎస్ ఎల్బీసీ టన్నెల్ ప్రమాదానికి కేసీఆరే కారణమని వ్యాఖ్యానించారు. పదేండ్లు



అధికారం అనుభవించిన కేసీఆర్.. ఆ ప్రాజెక్టును పడావు పెట్టారన్నారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తిగా ఉన్న ఆ పనులను పూర్తి చేసి నీటి సమస్యను తీర్చేందుకు ప్రయత్నించామన్నారు. కానీ ఇన్నాళ్లూ పడావు పడడంతో ఆ సొరంగం పై కప్పు కుప్పకూలిపోయిందని చెప్పారు. ముమ్మాటికీ ఈ పాపం కేసీఆర్ దే అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రూ.21వేల కోట్ల ఋణమాఫీ జరిగిందా? లేదా? రైతులే చెప్పాలి. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్న సీఎం అయినా ఎక్కడా కోతలు విధించడం లేదన్నారు. రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. స్వయంసహాయక సంఘాల్లో 65 లక్షల మంది మహిళా సభ్యులను కోటికి చేర్చి వారందరినీ కోటీశ్వరుల్ని చేస్తామన్నారు.





కలంజ్యోతి 3
సోమవారం 03.03.2025 Local News

# ప్రజాస్వామ్య విలువలను కాపాడిన గొప్ప నాయకుడు శ్రీపాదరావు

## కలెక్టర్ బి సత్య ప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్‌గా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజాస్వామ్య విలువలను కాపాడిన గొప్ప నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపాదరావు సేవలు మరువలేనివి

**కలంజ్యోతి, నిర్మల్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాస నసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివని వక్తలు కొనియాడారు. శ్రీపాద రావు జయంతిని ప్రభుత్వం మార్చి 2న రాష్ట్ర వేడుకగా నిర్వహించింది. కలెక్టర్ కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికా రులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా డీవైఎస్ఓ మాట్లాడుతూ సర్పంచ్‌గా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానంలో శ్రీపాదరావు ఎమ్మెల్యేగా, శాసనసభ స్పీకర్‌గా సేవ లందించారన్నారు. ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాలలో పాలు పంచుకొని ప్రజా నాయకుడిగా ఎదిగారన్నారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శివరాజ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావుకు ఘన నివాళి

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మాజీ స్పీకర్ శ్రీపాదరావు 90వ జయంతి వేడుకలను ఇల్లంత కుంట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, పలు ప్రైవేట్ ఆస్పత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బాలపోచయ్య, ఒగ్గు రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, అల్లెపు రజనీకాంత్, నాయకులు మామిడి రాజు, ఒగ్గు రంజిత్, కుంటాల శేఖర్ యాస నిఖిల్, హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ ఎస్పీ కార్యాలయంలో..

**కలంజ్యోతి, నిర్మల్ :** శ్రీపాదరావు జయంతి వేడుకలు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ సాయుధ దళ ముఖ్య కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి పోలీసు అధికారులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికా రులు, సిబ్బంది హాజరై శ్రీపాదరావు సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు వినోద్, రవి పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి రద్దు

### కలెక్టర్ సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.



## స్కానింగ్ సెంటర్ ప్రారంభం

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కేంద్రంలోని జంబిగద్దె సమీపంలో ఆదివారం 'గ్లోబల్ స్కానింగ్ సెంటర్'ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జీవన్ రెడ్డి స్కానింగ్ సెంటర్ మిషనరీని పరిశీలించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## హనుమాన్ దేవాలయ కమిటీ ఎన్నిక

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలోని హనుమాన్ దేవాలయ కమిటీ, చిట్టి కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూస రవికుమార్, ఉపాధ్యక్షులుగా నీల్గొండ సూరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల రాజ్ కుమార్ ని ఏకగ్రీవంగా ప్రకటించారు. కమిటీ సభ్యులుగా ఉప్పుల దేవేందర్, కొంకటి రాజు, నవీన్, గూడ మహేందర్, కూస శ్రీను, చాపల మధు, కూస సాయిలు, తోట రాజేష్, గుంటి రాజేందర్, శేఖర్, మహేందర్, సుదర్శన్, రాజు, అనిల్ ఎన్నికయ్యారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణంలోని స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం బిజీబిజీగా ఉండే మహిళలు ఆట పాటలతో సరదాగా గడిపారు. పోటీలలో గెలుపొందిన మహిళలకి, బాలికలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు సరళ, హరిప్రియ, శ్రీలత, 250 మంది మహిళలు పాల్గొన్నారు.



## వైకుంఠ రథం వితరణ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని గాలిపల్లి రెడ్డి సంఘానికి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ గాలిపల్లి ఆధ్వర్యంలో రూ.2,50,000 విలువగల వైకుంఠ రథం వితరణ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి అసోసియేషన్ సభ్యులకు ప్రత్యక దన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘంలో బెస్ట్ అచివ్మెంట్ సాధించిన ముస్కు రమణారెడ్డి తో పాటు 10 మందిని సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం డైరెక్టర్లు, వంద మంది సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మల్లుగారి రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, పుల్లుగారి చంద్రారెడ్డి, మాధవరెడ్డి, అసోసియేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, మధూకర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.



## వధూవరులకు ఆశీర్వాదం

### అల్లం బాలకిషోర్ రెడ్డి కానుక అందజేత

**కలంజ్యోతి, గీసుకొండ :** చంద్రయ్యపల్లె గ్రామానికి చెందిన నాగార్జున ట్రేడర్స్ యజమాని, మాజీ సర్పంచ్ ఉగ్గె రమాదేవి రవీందర్ దంపతుల కనిష్ఠ పుత్రిక వివాహ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించి, అల్లం బాలకిషోర్ రెడ్డి గారి కానుకను అందజేశారు. కార్యక్రమంలో మనుగొండ మాజీ సర్పంచ్ చాపర్తి కనకయ్య, ఊకల్ సొసైటీ డైరెక్టర్ మేకల రాజ్ కుమార్, డాక్టర్ మెరుగు సుధాకర్, కందికొండ రాజ్ కుమార్, మర్రి చిన్నఎల్లయ్య, ఏంబాడి పరమేష్, కాయితా అశోక్, బాధ చంద్రశేఖర్, చాపర్తి రమేష్, ఏంబాడీ మల్లేష్, తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## హ్యాపీ బర్త్ డే గజానంద్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సూరారం యూత్ బజరంగ్ దళ్ నాయుకులు గజానంద్ జన్మదిన వేడుకలు విశ్వకర్మకాలనీ ప్రెసిడెంట్ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన మిత్రులు కలిసి కేక్ కట్ చేయించి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికీ ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు గజా ఆయురారోగ్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, వారల నవీన్, ఏరుకుల్ రాజు, రాజుగౌడ్, జైరామ్, మల్లారెడ్డి, శివకుమార్, అశోక్, షఫీ, జగన్, పవన్, అభిలాష్ పాల్గొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

### ప్రిన్సిపాల్ రజితరావు

**కలంజ్యోతి, జగిత్యాల :** రాబోయే పది పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ రజితరావు అన్నారు. పట్టణంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో 'గుడ్ లక్ పార్టీ' పేరుతో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు సీనియర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు స్కిట్స్, ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అలరించారు. కార్యక్రమం చివర్లో 10వ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, ఉపాధ్యాయులకు, సీనియర్లుగా గౌరవించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజితరావు తమ మాటల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తేజభరితమైన ఉపదేశం అందించి, వారికి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆశించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులు, టీచర్లను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనికరావు ప్రశంసించారు.





## ఎల్కుర్తి హవేలీలో కాటమయ్య ఉత్సవాలు

కలంజ్యోతి, గీసుకొండ : మండలంలోని ఎల్కుర్తి హవేలీ గ్రామంలో గౌడ సంఘం కులదైవం కంఠమహేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు జలబిందల, హోమపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి జలబిందలు తీసుకొచ్చి జలాభిషేకం చేశారు. గణపతి పూజ, గణపతి హోమం చేశారు. నవగ్రహ హోమం, గండా దీపం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. సోమవారం గ్రామ దేవతల పూజలు, సాయంత్రం బోనాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కుల సంఘ పెద్ద మనుషులు, కుల సంఘ బంధువులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కలంజ్యోతి, నర్సంపేట :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం 2006 -2009 వరకు చదువుకున్న స్నేహితులు డిగ్రీ కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తమ చదువుకున్న రోజుల్లో తమ డిగ్రీ కాలేజీలో చదువుకున్న జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, అధ్యాపకులు సంతోష్, దివాకర్, ముస్సా మహ్మద్, పూర్వ విద్యార్థులు బైరి కృష్ణ, లడ్డు నరేష్, సతీష్, నాగరాజు సిరికొండ అనిల్ సోమేష్, బాలు, అజ్మీరా రవి, సురేష్, జన్ను రవి, సురేష్, అనిల్ రమేష్, రాజు, అనురాధ, ఓంకారేశ్వరి, నాగరాణి, నిర్మల, రామ రహమత్, కోమలత రజిత కవిత మాధవి తదితరులు పాల్గొన్నారు .

కలంజ్యోతి
సోమవారం 03.03.2025
Cinema

# హాట్ అండ్ క్యూట్

టాలీవుడ్ ముద్దుగుమ్మ తమన్నా భాటియా గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ ఎందరో అగ్ర హీరోలతో జతకట్టి.. అతితక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. భాషతో సంబంధం లేకుండా సినిమాల్లో, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తుంది మిల్క్ బ్యూటీ.  ముఖ్యంగా ఇరగదీసే డ్యాన్స్‌తో తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందింది. అంతేకాకుండా తమన్నా భాటియా ఐటెమ్ సాంగ్స్‌లో కూడా మెరిసింది. ఇక సినీ ఇండస్ట్రీకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా.. చెక్కు చెదరని అందంతో ఈ మిల్క్ బ్యూటీ కుర్రాళ్ల మతిపోగుడుతుందనడంలో అతిశయోక్తిలేదు. ఇక తమన్నా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో చాలా కాలంగా రిలేషన్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో తరచూ అనేక వార్తలు వస్తుంటాయి. ఈ వార్తలన్నీ ఎంతవరకు వాస్తవమో తెలియదు. ఇదంతా పక్కన పెడితే ఈ మిల్క్ బ్యూటీ తాజాగా సోషల్ మీడియా వేదికన ఓ పోస్ట్ పెట్టింది. వైట్ డ్రెస్‌లో బంగారంలా మెరిపోతున్న ఫొటోలు నెట్టింట పంచుకుంది. ఈ ఫ్రాక్‌లో తమన్నా క్యూట్‌గా కనిపిస్తూనే మరో వైపు హాట్ హాట్ అందాలను ప్రదర్శించింది. కనిపించి కనిపించని ఎద అందాలతో కుర్రాళ్లకు కిక్కెక్కిస్తున్నది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

